

# యివేం బ్రతుకులు!

'నీలాదేవి'

ఆ వూళ్లో పంచాయతీ పెట్టి తనభార్యను తీసుకు వెడదామని వెళ్ళాడు రాజు. పెద్దమనుష్యులకు తన గాథ చెప్పాడు. వారు అంతా విన్నారు. గుమాస్తా వెంకట్రామయ్యను రాజ్యలక్ష్మి దగ్గరకు పంపారు. ఆమె అప్పుడే బడిపిల్లలను వదిలిపెట్టి తలుపులేసి భోజనం చేయడానికి వెళ్ళబోతోంది.

"వూరిపెద్ద రమ్మంటున్నారు మిమ్మల్ని" అన్నాడు వెంకట్రామయ్య.

"ఎందుకు" అన్నది ధీమాగా.

"ఎవరో మీకోసరం వచ్చారు. రమ్మన్నారు ఏదో పంచాయతీ జరిపించాలట"

"పంచాయతీ చేస్తారా! పెద్దమనుష్యులు ఆరోజు నన్ను అనుమానించి నలుగురు పిల్లలతో తన్ని తీసుకువచ్చి మా నాన్నదగ్గర పడవేసినపుడు. మా నాన్న చనిపోయాక నాపొట్ట నాకిప్పించమన్నపుడు లేనిపెద్దలు యీనాడు నన్ను పంచాయతీకి పిలిపించారా, నేను రాను" అన్నది కఠినంగా.

"మీ యిష్టం. మీమంచికే వూరిపెద్ద పోలయ్యగార్ని కాదంటే మీకు యీవూళ్లో మంచిపేరుండదు" అన్నాడు వెంకట్రామయ్య బెదిరిస్తూ.

అటుగా అపుడేపోతున్న రాజయ్య ఆసంభాషణ విని వచ్చాడు.

"ఏందయ్యోవ్ గుమాస్తా పిచ్చిగా మాటాడుతున్నావ్ మర్యాదగా వచ్చినదోవనపో! లేకపోతే ఏ సంగతేదో చూడాల్సి వుంటుంది" అన్నాడు.

ఆ మాటలు విని కిక్కురుమనకుండా వెళ్ళిపోయాడు వెంకట్రామయ్య

"చూడు బాబాయ్! ఏదో పదిమందిపిల్లలతో బడిపెట్టి యిలా బ్రతుకుతున్నాననేగా వాళ్ళకు కుళ్ళు. అయినా నువ్వెందుకు జోక్యం చేసుకున్నావు అసలే మీకు పార్టీలు.కక్షలు" అన్నది బాధగా రాజ్యలక్ష్మి.

"వాళ్ళ మొఖం డబ్బుండగనే సరా! నీతీ నిజాయితీ లేక పోయాక సరేవస్తా" అంటూ ఆయన వెళ్ళిపోయాడు.

గుమాస్తా వెంకట్రామయ్య వెళ్ళి జరిగిన సంగతంతా పెద్దలకు నివేదించాడు. వాళ్ళు చేసేదేమి లేక పోయింది. అయినా రాజ్యలక్ష్మి భర్త రాజే ఒక సలహా యిచ్చాడు. పగ అనేది భార్యాభర్తలైనా, స్నేహితులైనా రగిలితే ఆరదు

"మీ వూరిలో సరైన బడిలేదు. ప్రభుత్వ బడి పెట్టించి పిల్లలందర్నీ పోగుచేసి ఆమె బడిని పడగొట్టండి మీరు వూరికి మంచి చేసినట్టు వుంటుంది. ఆమె జీవనోపాధి పడిపోయి అక్కడి పిల్లలు జీతాలు కట్టని బడిలో చేరుతారు. ఆమె దేముడా అని నా దగ్గరకే రావాలి" అన్నాడు.

"నిజమేనయ్యోయ్ అతను చెప్పింది యీరోజే ఆ ప్రయత్నం మొదలెడదాము" అన్నాడు పోలయ్య గారు.

* * *

స్కూలు విషయం అంతా నిర్ణయమైంది, పెద్దలంతారూ తమ ప్లాను బాగా సాగిందనుకున్నారు. కాని ఆ బడిని సరిగా నడిపి, పిల్లలు మళ్ళీ రాజ్యలక్ష్మి దగ్గరకు పోకుండా వుండాలంటే, చక్కగా చెప్పగలిగిన పెద్ద తలకాయ అంటే హెడ్మాస్టరు మంచివాడువుండాలి.పిల్లలపైన ఊరిపైన అభిమానం వున్న వాడైతే తమ ప్లాను నెరవేరుతుంది. అందుకే తాము ఎలా చెపితే అలా వినే వ్యక్తి శ్రీకృష్ణ ఒక్కడే అని భావించారు. శ్రీకృష్ణ ఆ వూరివాడే పట్నంలో ఒక బడిలో పనిచేస్తున్నాడు. ఒక్కసారిగా తన వూరి పెద్దలు కొందరు తన యింటికొచ్చేసరికి తబ్బిబ్బు అయ్యాడు శ్రీకృష్ణ.

పట్నంలో అద్దె కొంపలు, పాలు. పెరుగు మంచివి దొరకవు దరలు యెక్కువ. సరైన ఆరోగ్యం వుండదు అని అలా యెన్నో విషయాలు 'పల్లెలు పట్నాలు' గురించి వారు శ్రీకృష్ణతో చర్చించి ఆఖరికి అతన్ని తమ వూరు రావడానికి ఒప్పించారు.

సరే మంచిరోజుచూసి వస్తాను. మీరు మిగిలిన పనులుచూసి అక్కడికి నన్ను వేయించండి' అన్నాడు శ్రీకృష్ణ నమస్కారాలుచెప్పి వాళ్ళు వెళ్ళిపోయారు.

* * *

పోలయ్య బృందం వూరువెళ్ళి స్కూలు ప్రారంభం చెయ్యాలని, ఎవర్ని ఆహ్వానించాలని మొదలైన పనుల గురించి సన్నాహాలు చేస్తున్నారు. హెడ్ మాష్టరుగ వచ్చే వ్యక్తిని గురించిరాజ్యలక్ష్మి విన్నది, శ్రీకృష్ణ తనకు తెలుసు. చిన్ననాడు తనను కావాలని కోరితే చిలిపితనంవల్ల చెంప ఛెళ్ళుమనిపించింది. ఆ తర్వాత రాజ్యలక్ష్మికి పెళ్ళయింది. వెళ్ళిపోయింది. అలాంటి వ్యక్తి ఆ వూరువచ్చి తనతో పోటీపడి బడిపెట్టి తనజీవనోపాధిని నాశనం చేయడానికి సిద్ధమవుతున్నాడు. తనే వెళ్ళి తన జీవితం యెలా ఛిన్నాభిన్నం అయిందో వివరించి, శ్రీకృష్ణ రాకుండాచేస్తే మంచిదని భావించి రాజ్యలక్ష్మి పట్నం వెళ్ళింది శ్రీకృష్ణ దగ్గరకు.

సాదరంగా ఆహ్వానించాడు రాజ్యలక్ష్మిని శ్రీకృష్ణ.

"చిన్నతనంలో నిన్ను తిరస్కరించాను. యిప్పుడు నువ్వు కావాలని వచ్చాను" అన్నది.

ఆ మాటలకు ఆశ్చర్యపోయాడు. పైకి తెలియ

---

తున్నారు. హాస్పిటల్‌వారు దొంగవారికి ఒక మనవికూడా చేసుకున్నారు రేడియో ద్వారా! "అయ్యా! ఆ ఇంక్యుబేటర్‌వల్ల ఎంతో ప్రమాదముంది. దానిని జాగ్రత్తగా, మెతారంగా తీసుకువెళ్ళండి. దాన్ని మీరు ఎక్కడైనా వదిలేస్తే పోలీసువారికి చెప్పండి" అని. దొంగగారు ఏమంటాడో మరి!

★

నివ్వకుండ "ఎందరుపిల్లలు" అన్నాడు. "నల్గురు". "అబ్బ. యింకాసేపు ఆ చిన్నతనపు ఆకర్షణతోంగి చూస్తూనే వున్నది లక్ష్మి" అన్నాడు ఆప్యాయతతో.

"ఆ అందం, ఆకర్షణే మా వారికి అక్కర్లేక పోయింది. నన్ను అనుమానించి వెళ్ళగొట్టారు."

"వెళ్ళగొట్టారా"

"ఛీ... ఎంతపని చేశాడు. మరెక్కడవుంటు న్నావు అందులోను పిల్లలున్నారన్నావు".

మనవూళ్ళోనే ఒక బడిపెట్టాను. బాగా చెపుతున్నాను. యిప్పుడు నువ్వొచ్చి ఆ పిల్లలందర్ని కొత్త బడిలోకి తీసుకుంటే నా గతేంకాను. వాళ్ళ నెలకి రెండురూపాయలు యివ్వటం తప్పుతుందని నీకొత్త బడిలోకే జేరుతారు యింక నేను బ్రతికేదెలా" అన్నది గద్గదికంగా.

ఆమె మాటలకు శ్రీకృష్ణ బాధపడ్డాడు. 'నేను రాకుండా వున్నా మరొకర్ని అక్కడవేస్తారు. అప్పుడెలా' అన్నాడు.

'ఆ మాటా నిజమే. కాని నువ్వవస్తే అందరూ నీకు తెలుసు. తప్పకుండా నా బడి పడిపోతుంది" అన్నది రాజ్యలక్ష్మి

"అంతకంటే నేను వస్తేనే నీకు సహాయంగ వుంటుందేమో అంతేకాకుండా నాకు యిక్కడి కంటే ఒకయాభై, అరవై, రూపాయలు కలిసివస్తై ఆ డబ్బు నీకే యిస్తాను."

"అలా నీ చేతిమీదుగా తీసుకుంటే నా మన సొప్పదు. కష్టపడి జీవించాలి అప్పుడే నాకు తృప్తి"

"వాళ్ళకు మాట యిచ్చాను యీపాటికి ట్రాన్స్ఫర్ ఆర్డరు వచ్చే వుంటుంది. యిటు నీకు జీవన భృతి వుండదు. పెద్ద చిక్కే సమస్యే అయింది. అయినా నాప్రయత్నం నేను చేస్తాను"

"నువ్వు ఎట్టి పరిస్థితులలో మన ఊరు రానట్టేగా" అన్నది

'అలా అని యెలా చెప్పను. ఆర్డరురాకపోతే తప్పకుండా విరమించుకుంటాను. ఈ రాజకీయాలలో నాకు పరిచయంలేదు. ఆర్డరు పడిందంటే మనతరంకాదు మార్చుకోడం పడకపోతే ఒక వంద రూపాయలు పారేసి రాకుండా చూసుకుంటాను." అన్నాడు ఆమెపైన అభిమానం కొద్దీ.

"సరే నీ దయ" అని చెప్పి వెళ్ళిపోయింది ఆమె వెళ్ళిన దిక్కే చూస్తూ కూర్చున్నాడు శ్రీకృష్ణ

* * *

పై సంఘటన తర్వాత ఒక రోజు సాయంత్రం చీకటులు పడుతుంటే పోలయ్య రాజ్యలక్ష్మి దగ్గర కెళ్ళాడు, అతన్ని చూస్తూనే ఆమె భయపడింది.

"మళ్ళేనా!" శ్రీకృష్ణ రాకుండా చేసింది. ఏం మంత్రం వేశావు" అన్నాడు వికటంగా నవ్వుతూ

"ఛీ... సిగ్గులేక నా దగ్గరకొచ్చావా అంతా మీరు పన్నిన కుట్రేగా" అన్నది కూర్చో మని అన కుండా కూడా.

"ఎంత నంగనాచివే! అయినా నీతో నాకు వాద మెందుకు. ఇదిగో. నా మాట విన్నావంటే నిన్ను ఈ బడిలో వేయిస్తాను. ఏ మంటావు" అంటూ చెయ్యిపట్టుకొని దగ్గరకు లాగాడు.

అంతే అతని చెంప ఛెళ్ళు మన్నది

"జాగ్రత్తగా బ్రతుకు యీ సంగతి నలుగురికి తెలియక ముందే బయటకు నడువు. యీ దెబ్బకు ప్రతిఫలంగా నీవు మనిషివైతే, పిల్లల గలవాడివైతే. అన్నమే రోజూ తింటూ వుండే నాకు వుద్యోగం ఇప్పించు నా భర్తను మంచి మార్గంలో పెట్టి నా కాపురం నిలబెట్టు పూరి పెద్దగా అదే నీ బాధ్యత" అని లోపలికి వెళ్ళిపోయింది చేయి విదిలించుకుని.

చెంప నిమురుకుంటూ ఎవరూ చూడలేదు అంతే చాలు అని అక్కడినించి నిష్క్రమించాడు పోలయ్య.

* * *

"నువు రాకపోవడం వల్ల, ఆ వుద్యోగం నాకు యిప్పించారు." అన్నది రాజ్యలక్ష్మి శ్రీకృష్ణకు యెదురుగా కూర్చుని.

"అవును ఆరోజు ఏదో విధంగా అప్పటికప్పుడు నేను వెళ్ళి క్యాన్సిల్ చేయించాను, లేకపోతే నన్ను అక్కడికి వేసేవారే" అన్నాడు.

'అందుకే కృతజ్ఞతలు తెల్పుకుని వెడదామని వచ్చాను'

"మంచిదే వుండు లోపలికెళ్ళి కాఫీ, టిఫిను తెస్తాను. పోయిన సారికూడా వెంటనే వెళ్ళి పోయావు' అన్నాడు లేచి లోపలికి పోబోతూ.

'భలే వాడివే నువ్వు చెయ్యడమా! మీ శ్రీమతి లేదా'

'లేదు పుట్టింటికెళ్ళింది' అంటూ లోపలి కెళ్ళాడు.

'ఐతే నువ్వుండు నేను చేస్తాను" అంటూ అతన్ని అనుసరించింది

ఆమెకు వంట గదిలో ఏవి యెక్కడ వున్నవో అన్ని చూపించి యివతలకు వచ్చి తలుపులన్నీ వేసేశాడు.

కాఫ్యాదులు పూర్తి అయినతర్వాత మేడమెట్లెక్కుతూ' పైకిరా మా శ్రీమతి ఫోటో వున్నది చూద్దువుగాని' అన్నాడు దురుద్దేశం పైకి కన్పించ నీయకుండా.

నెమ్మదిగా అడుగులో అడుగువేసుకుంటూ పైకెళ్ళారు యిద్దరు. అది అతని పడకగది గదిలోపల బల్లపైన రేడియో, రేడియోపైన పెద్ద ఫ్రేములో యిద్దరి ఫోటోలువున్నాయి

'యిదిగో చూడు" అంటూ ఆమెకు అందించాడు. రాజ్యలక్ష్మి మంచందగ్గరనుంచుని చూడటం గమనించి ఆమెను ఒక్కతోపు తోశాడు మంచం పైకి అనుకోని. ఆ సంఘటన ఆమెను కదిలించింది. ఆశ్చర్యపోయింది. భయపడింది. సహాయం చేసినవ్యక్తి. చిన్ననాటి స్నేహితుడు. తనను కోరుకున్న వ్యక్తి అనితెలిసీ ఒంటరిగా తను ఆగుహలో అడుగుపెట్టింది. యిప్పుడు పూర్తిగా బందీ అయ్యింది. తను చేయగలిగిందిలేదు. అతని కబంధ హస్తాలు కబళించివేస్తాయి. అనే ఆలోచనతో, భయంతో అతనివంకే చూస్తోంది. అతను నిస్సంకోచంగా మంచంపైన ఒకప్రక్క కూర్చున్నాడు ఆమెచేతిని తనచేతిలోకి మృదువుగా తీసుకుని 'లక్ష్మి కోపమా' అన్నాడు లాలింపు స్వరంతో.

ఆమె యేమి మాట్లాడలేని అశక్తురాలైంది భగవంతుడ్ని తలుచుకుంటోంది. కింద పెద్దగా చప్పుడైంది ఎవరోవచ్చి శ్రీకృష్ణకోసం పిలుస్తున్నారు. పైనగదిలోవున్న 'బెల్' మోగింది, చేసేది లేక శ్రీకృష్ణ మంచంపైనుంచి లేచి గదితలుపులు బంధించి వుక్రోషంతో కిందికిదిగాడు. నిస్సహాయురాలై చూస్తు పడుకున్నది రాజ్యలక్ష్మి.

క్రిందకెళ్ళి తలుపుతీసి ఎదురుగా నుంచున్న వ్యక్తిని చూసి నిర్ఘాంత పోయాడు. అతని భార్య. లలిత సూట్ కేస్‌తో నుంచుని వున్నది

"ఏమిటండీ ఆ మొద్దునిద్ర యెంత సేపని పిల్వను" అంటూ లోపలికి వచ్చి సూట్ కేస్ బల్ల మీద వుంచి, "వుక్కగా వున్నది స్నానంచేస్తాను! కాఫీ కేమైనా పాలున్నాయా." అంటూ పెట్టతెరిచి టవల్ తీసుకుని బాత్‌రూంలో కెళ్ళింది.

వెంటనే చకచకా మెట్లెక్కి పైకెళ్ళి గది తలుపులు తీసి "రా రాజ్య లక్ష్మినా శ్రీమతివచ్చింది. పరిచయం చేస్తాను" అన్నాడు ఏమీ తెలియని నంగనాచిలా!

"హే భగవాన్! యెంత పెద్ద ఆపద నుంచి, నన్ను రక్షించావు" అన్నదిపైకే రాజ్యలక్ష్మి తన మనసులోని మాటను.

'లక్ష్మి నువ్వునన్ను క్షమించాలి యిప్పుడే నువ్వు బజారునుంచి వచ్చినట్టుగా బయటనుంచి రావాలి, నా శ్రీమతి స్నానం చేస్తుంది త్వరగా" అన్నాడు చేసిన తప్పు క్షమించమనే ధోరణిలో.

తనలోతను నవ్వుకుని "నీ అంత నయవంచన నాకు తెలియదు అన్ని రోజులు మనవికావు యిక నుంచైనా మనిషిగా మసులుకో' అంటూ చరచరా గదిబయటకు వచ్చేసింది.

ఆమెకన్న ముందుగా శ్రీ కృష్ణ మెట్లుదిగి బాత్ రూమ్ వరకు వెళ్ళి భార్య స్నానం ముగించిందో లేదో చూచివచ్చాడు. అప్పటికే రాజ్యలక్ష్మి రోడ్డు పైకి వెళ్ళిపోయింది యింట్లో నుంచి.

'అమ్మయ్య" అనుకుని కుర్చీలో కూలబడ్డాడు శ్రీకృష్ణ.

* * *

యింటి కెళ్ళేసరికి ఒక వుత్తరం రాజ్యలక్ష్మి కోసరం ఎదురు చూస్తోంది చించి చూసింది.

"నాదేపొరపాటు తప్పు తెలుసుకున్నాను. అప్పుడు తాగిన మైకంలో, నిన్ను అలా బాధించాను. యిప్పుడు రోజులు గడవడం కష్టంగా వున్నవి. నీ వెలా చెపితే అలా నీతో వుంటాను పిల్లల్ని చూసుకుంటూ కాలం గడుపుతాను ఈ చివరి దశలో ఆ మాత్రం నన్ను కరుణించు నీ లేఖ కొరకుఎదురు చూస్తుంటాను,

నీ ఆశ్రయం కోరు
నీ భర్త

వుత్తరం చదువుకుని. ముంగురులు సవరించుకుని, పిల్లల్ని పిలిచి. తను పట్నంనుంచి తెచ్చిన చాక్లెట్లు యిచ్చి 'రేపు మీ నాన్న వస్తాడు అన్నది పిల్లలతో!

ఆ మాటలు విని పిల్లలు "నాన్న వచ్చారు. లోపల మంచం మీద పడుకున్నారు" అన్నారు పిల్లలు.

ఆ మాటలు విన్న రాజ్యలక్ష్మి ఆత్రుతుగా లోపలి కెళ్ళింది. మంచంపైనవున్న వ్యక్తి దగ్గరగా వెళ్ళింది. కాంతి హీనమైన నవ్వు ఒకటి ఆ వ్యక్తి మొహంలో కనిపించడం గమనించి బావురు మన్నది రాజ్యలక్ష్మి.

★